# కబళిస్తున్న క్యాన్సర్



ప్రపంచవ్యాప్తంగా కోటి మందికి పైగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. మనదేశంలో ఈసంఖ్య 15 నుంచి 20 లక్షల వరకు ఉంది. ప్రతి ఏడాది మనదేశంలో కొత్తగా 10 లక్షల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. ఇందులో 5 లక్షల మందికి పైగా రోగులు చనిపోతున్నారు. జిల్లాలో ఇప్పటివరకూ 7326 మంది ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయించుకున్నారు. క్యాన్సర్ రోగులు పెరగడానికి కారణం.. వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం, లక్షణాలను గుర్తించడంలో అవగాహన లేకపోవడం. దీన్ని అధిగమించి.. సామాన్య ప్రజలకు కూడా అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతి ఏటా ఫిబ్రవరి 4వ తేదీని క్యాన్సర్ నివారణ దినంగా ప్రకటించింది. ఈసందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

**జిల్లాలోనూ వేలల్లో బాధితులు.. రోగులకు అండగా 'ధాత్రి' ఫౌండేషన్**

**నేడు క్యాన్సర్ నివారణ దినం**

**ఖమ్మం అర్బన్:** ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం 2014 నాటికి 14.1 శాతం మంది క్యాన్సర్ బారిన పడి అందులో 8.2 మి లియన్ల మంది మృత్యువాత పడ్డారు. అంటే జనాభాలో 14.6 శాతం మంది క్యాన్సర్ తో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా క్యా న్సర్ నివారణకు రూ. 41,17,000 కోట్లు ఖర్చు చేశారు. ఇదీ స్థూలంగా అమెరికా రక్షణ బడ్జెట్ అంత. అంతే కాకుండా 2014 నాటికి 1,65,000 వేల మంది 15 సంవత్సరాలలోపు పిల్లలు ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సన్ వ్యాధి బారిన పడ్డట్టు నివేదికలు తెలుపుతున్నాయి. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితం కాకుండా అన్ని దేశాల్లో కామన్‌గా క్యాన్సన్ వ్యాధి విజృంభిస్తోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్యాన్సర్ వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నట్టు గణాంకాలు తెలుపుతున్నాయి.

**● క్యాన్సర్ అంటే**

సాధారణంగా మానవ శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రణకు గురవుతాయి. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువ ల్ల వే గంగా పెరిగి అస్తవ్యస్తంగా మారతాయి. కణ సమూహాలను కంతి (ట్యూమర్) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన కంతుల సముహాన్ని క్యాన్సర్ అంటారు. శరీరంలో అన్ని కంతులన్నీ క్యాన్సర్ కారకాలు కావు.

**● స్క్రీనింగ్ పరీక్షలతో చెక్**

ఎటువంటి క్యాన్సర్ లక్షణాలు లేకపోయినప్పటికీ కేన్సర్ పరీక్షలు చేయించుకోవడాన్ని స్క్రీనింగ్ అంటారు. ఇలా చెక్ చేయడం వల్ల కేన్సర్ కణుతులు ఉంటే గుర్తించి వ్యాధి విస్తరించకుండా చేయవచ్చు. తొలిదశలోనే గు ర్తించడం వల్ల క్యాన్సర్ పూర్తిగా నయమవుతుంది. రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడానికి మమ్మోగ్రామ్, సెర్వికల్ కేన్సర్‌కు పాప్‌స్మియర్, కోలన్ కేన్సర్‌కు కొలనోస్కోపి, ప్రోస్టేట్ కేన్సర్‌కు డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్ వంటి పరీక్షలు ఉపకరిస్తాయి.

**● క్యాన్సర్ లక్షణాలు:** మల విసర్జనలో తేడా లు, గొంతు నొప్పి ఎంతకూ తగ్గకపోవడం, రక్తస్రావం, ఆహారం మింగడం కష్టం కా వడం, జీర్ణం కాకపోవడం, పుట్టుమచ్చల్లో తే డాలు, దగ్గు, స్వరంలో తేడా రావడం

**● క్యాన్సర్ నిర్ధారణ:** రక్తపరీక్షలు, బయాప్సీ, ఎక్స్‌రే, సీటీస్కాన్, ఎమ్ఆర్ఐ స్కాన్, పెట్‌స్కాన్ వంటి పరీక్షలు క్యాన్సర్ నిర్ధారణ, స్టేజ్ తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి.

**● చికిత్స:** సర్జరీ, రేడియోథెరపీ, కన్వెన్షనల్ కీ మోథెరపీ వంటి చికిత్సలు కేన్సర్ నుంచి బ యటపడేందుకు ఉపకరిస్తున్నాయి. టార్గెటెడ్ థెరపీ క్యాన్సర్ చికిత్సలో మైలు రాయిగా చెప్పుకోవచ్చు. కీమోథెరపీ కోసం రోజుల తరబడి ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం కూ డా తగ్గింది. జీవనవిధానంలో మార్పులు చే సుకుని క్యాన్సర్‌పైన అవగాహన పెంచుకో వాలి. పట్టణ ప్రాంతాల్లో క్యాన్సర్ తీవ్రత ఎ క్కువగా ఉంది.

**● ఇదీ జిల్లాలో పరిస్థితి**

ఖమ్మం, కొత్తగూడెం, పట్టణాల్లో క్యాన్సర్ బాధితులు ఎక్కువగా ఉన్నారు. 2008 నుంచి ఇప్పటివరకూ 7326 మంది జిల్లాలో క్యాన్సర్ బారిన పడి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు తీసుకుంటున్నారు. వీరిలో 3860 మంది మెడికల్ అంకాలజీ (కీమోథెరపీ) కింద, 2208 మంది రేడియోషన్ అంకాలజీ కింద, 1208 మంది సర్జికల్ రోగులు ఉన్నారు. వీరి కోసం ఆరోగ్య శ్రీ ద్వారా 354.72 కోట్లు ఖర్చు చేశారు. ఆ రోగ్యశ్రీ పరిధిలోకి రాని వారు ఇందుకు అదనం.

**● 'ధాత్రి'చేయూత**

రక్త క్యాన్సర్, ఇతర రక్త సంబంధిత వ్యాధుల తో బాధ పడుతున్న రోగులను ఆదుకునేందుకు 'ధాత్రి' అనే స్వచ్ఛంద సంస్థ చేయూత నిస్తోంది. ఆఖరి దశలో ఉన్న రోగులకు జ న్యుపరంగా సరిపోయే మూల కణాలను అందించడం వల్ల రోగుల ప్రాణాలను కాపాడ గలుగుతున్నారు. ఈ సంస్థను 2009లో ర ఘు రాజగోపాల్ అనే వ్యక్తి చెన్నై కేంద్రంగా స్థాపించారు. రక్త క్యాన్సర్ అనేది ఎము కమజ్జలో వస్తుంది. దీని వల్ల రక్త కణాల ని ర్మాణంలో తెల్ల రక్తకణాల పనితీరు దెబ్బతింటుంది. దీని వల్ల ప్రతి సంవత్సరం వేలాదిమంది ప్రాణాలను కోల్పోతున్నారు. ఇటు వంటి రోగులను మూల కణాల మార్పిడి ద్వారా ధాత్రి కృషి చేస్తోంది. ఇప్పటి వరకు 138మంది దాతల మూల కణాలను దానం చేసి రోగుల ప్రాణాలను కాపాడారు. అందు లో 20మంది దాతలు జిల్లావాసులు కావడం గర్వకారణం. ఇంకా రెండు వేలమంది రోగు లు తమకు సరిపోయే దాత కోసం ఎదురు చూస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 15 వేలమంది దాతలు రిజిస్టర్ అయ్యి ఉన్నా రు. రెండు తెలుగు రాష్ట్రాల దాతల కో-ఆర్డినేటర్‌గా జిల్లాకు చెందిన చావా రవీంద్రనా థ్ వ్యవహరిస్తున్నారు.



శరీరంలో వృద్ధి చెందుతున్న క్యాన్సర్ కణాలు

# 'మిషన్'వేగంతో పూర్తి చేయాలి

"ప్రభుత్వం మిషన్ భగీరథను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. పనులను 'మిషన్' వేగంతో పూర్తి చేయాలి. పనుల్లో నాణ్యత పాటించాలి. జిల్లాలోనే ఈ పథకానికి రూ..377కోట్లు ఖర్చు చేస్తున్నా"మని ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి స్మితాసబర్వాల్ అన్నారు. జిల్లాలో జరుగుతున్న మిషన్‌భగీరథ పనులను పరిశీలించేందుకు ఆమె బుధవారం జిల్లాకు వచ్చారు. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులు ఆమెకు పనులు జరుగుతున్న తీరును మ్యాపుల ద్వారా వివరించారు.

**కాంట్రాక్టర్, అధికారులకు ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి స్మితాసబర్వాల్ ఆదేశం**

**వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న 'మిషన్‌భగీరథ' పనుల పరిశీలన**

**కనకగిరి ఎంఎల్‌డీ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్**



వైరాలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న స్మితాసబర్వాల్

**వైరా:** మిషన్ భగీరథ(ఇన్‌టెక్‌వెల్) నిర్మాణ పనులను ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్ సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డీఎస్. లోకేశ్‌కుమార్, సీఎంవోహెచ్‌డీ ప్రియాంకవర్గీస్, ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్‌తో కలిసి వైరా రిజర్వాయర్ గుట్టల వద్ద జరుగుతున్న మిషన్ భగీరథ నిర్మాణాన్ని బుధవారం సాయంత్రం ఆమె సందర్శించి పరిశీలించారు. మిషన్ భగీరథ సీఈ సురేశ్‌కుమార్, నాగార్జున్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వైస్‌చైర్మన్ ఎస్.బాబును వైరా మిషన్ భగీరథ నిర్మాణ పనుల గురించి స్మితాసబర్వాల్ అడిగి తెలుసుకున్నారు.

### స్మితా సబర్వాల్ చొరవతో కనకగిరి ఎంఎల్‌డీ 50 నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

కల్లూరుకు సమీపంలోని కనకగిరి గుట్టల వద్ద ఎంఎల్‌డీ50 పథక నిర్మాణానికి స్మితాసబర్వాల్ చొరవతో అనుమతులు లభించాయి. గురువారం నుంచి ఎంఎల్‌డీ నిర్మాణానికి అటవీశాఖ అధికారులు ఓకే చేశారు. వైరా రిజర్వాయర్ వద్ద ఇన్‌టెక్‌వెల్‌ను పరిశీలించిన స్మితాసబర్వాల్ కలెక్టర్ లోకేశ్‌కుమార్‌తో కలిసి అటవీశాఖ జిల్లా అధికారి ప్రకాశరావుతో కనకగిరి గుట్టల వద్ద 4.07హెక్టార్ల అటవీ స్థలాన్ని మిషన్ భగీరథ 50ఎంఎల్‌డీ నిర్మాణానికి కేటాయించాలనే విషయమై చర్చించారు. ఇప్పటివరకు అటవీ శాఖకు చెందిన ఆభూమిని మిషన్ భగీరథ ఎంఎల్‌డీ నిర్మాణానికి అటవీశాఖ ఇవ్వలేదు. ఆవిషయమై అటవీ శాఖ జిల్లా అధికారి ప్రకాశరావుతో చర్చించి ఆభూమి ఇచ్చేందుకు ఓకే చేయించారు.

**అశ్వాపురంలో..**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంవో)అదనపు కార్యదర్శి స్మితాసబర్వాల్ అధికారులను ఆదేశించారు. మండలపరిధిలోని కు మ్మరిగూడెంవద్ద నిర్మిస్తున్న వాటర్‌గ్రిడ్ ఇన్‌టేక్‌వెల్ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. మూడునెలల్లోగా పనులను పూర్తిచేయాలన్నారు. ఇన్‌టేక్‌వెల్ పనులను పరిశీలి ంచిన అనంతరం అధికారులు ఆమెకు వా టర్‌గ్రిడ్ నిర్మాణం, పైపులైన్లఏర్పాటు, నిల్వసామర్థ్యం తదితర వివరాలను వివరించారు. ప్రాజెక్టు మ్యాపు, ఫొటోఎగ్జిబిషన్ ద్వారా స్వయంగా కలెక్టర్ లోకేష్‌కుమార్, స్మితాసబర్వాల్‌కు పనుల ప్రాధాన్యాన్ని వివరించారు. కుమ్మరిగూడెంనుంచి అశ్వారావుపేటవరకు తాగునీరు సరఫరా చేయనున్నామన్నారు. 20 మీటర్లలోతు, 30మీ టర్ల వెడల్పుతో ఇన్‌టేక్‌వెల్‌తోపాటు 20కేవీ విద్యుత్తు ఉపకేంద్రంకూడా ఇక్కడ నిర్మించనున్నట్టు తెలిపారు. గోదావరి నీటిలభ్యతతోపాటు దుమ్ముగూడెం ఆనకట్ట వివరాలను కూడా స్మితాసబర్వాల్ అడిగితెలుసుకున్నారు. భద్రాచలం ఐటీడీఏ పీవో రాజీవ్‌గాంధీహన్మంతు, పాల్వంచసబ్‌కలెక్టర్ కాళీచరణ్‌కర్తాడే, ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ సురేష్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ రవీందర్, డీఈ ఏసుబాబు, భద్రాచలం ఏఎస్పీ భాస్కర్‌భూషణ్, అశ్వాపురం తహసీల్దార్ బి.కుసుమ, సీఐ సాంబరాజు పాల్గొన్నారు.

**వాజేడులో..**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ పథకం పనులను వేగిరం చేయలని సీఎంవో అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్ అన్నారు. బుధవారం పూసురు వద్ద నిర్మిస్తున్న వాటర్‌గ్రిడ్‌ను ఆమె పరిశీలించారు.హైదరాబాద్ నుం చి హెలికాప్టర్ ద్వారా మండపాక వచ్చారు. కలెక్టర్ లోకేష్ కుమార్ ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం గోదావరి వద్ద నిర్మిస్తున్న ఇంటేక్ వెల్ పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అమెతో పాటు సీఎం కా ర్యాలయ ఓఎస్‌డీ ప్రియాంక నర్గీస్, కలెక్టర్ లోకేష్‌కుమార్, ఐటీడీఏ పీవో రాజీవ్‌గాంధీ హనుమంతు, డీఎఫ్‌వో శివాల రాంబాబు, వాటర్‌గ్రిడ్ ఎస్ఈ చెన్నరెడ్డి, ఈఈ రవీందర్, సీఈ సురేష్‌కుమార్, తహసీల్దార్ వీరప్రకాష్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, వాజేడు,పేరూరు ఎస్ఐలు వరుణ్‌ప్రసాద్, తిరుపతి రెడ్డి, పలువురు పాల్గొన్నారు.



కుమ్మరికుంటలో ఇన్‌టేక్‌వెల్‌ను మ్యాప్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**కొణిజర్లలో..**

మండల పరిధిలోని తనికెళ్ళ గుట్టప్రాంతం లో జరుగుతున్న వాటర్‌గ్రిడ్ పనులను బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం అదనపు కార్యదర్శి స్మితాసబర్వాల్ పరిశీలించారు. పనుల తీరును అధికారులను అడిగి తెలు సుకున్నారు. మిషన్‌భగీరథ పనుల్లో భాగం గా సంపుల నిర్మాణం, ఓవర్‌హెడ్ ట్యాం కులు నిర్మిస్తామని వివరించారు. పనులకు సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సంబంధిత కాం ట్రాక్టర్‌ను ఆదేశించారు.